JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 287 06 శనివారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రారంభోత్సవం

జనసైన్యం సిటి

కరీంనగర్ పట్టణం లో IDSMT (పాత మునిసిపల్ గెస్ట్ హౌస్ ) కు శంకుస్థాపన చేసిన టీపీసీసీ చీఫ్ మీజ బొమ్మ మహేష్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ .అనంతరం ఫుడ్ కోర్ట్స్ ప్రారంభించిన మంత్రులు, పీసీసీ చీఫ్ ..కార్యక్రమం లో పాల్గొన ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ , కవ్వంపల్లి సత్యనారాయణ , మేడిపల్లి సత్యం , సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేంద్ర రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్టీప మెంబెర్ పడాల రాహుల్ , గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం ,అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ , కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ లోని రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రారంభించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్. కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు





మేడిపల్లి సత్యం , ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్ , గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్ ,ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో అనేక అభివృద్ధి పనులు చేసి చూపించారు





డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

జనసైన్యం సిటి

బీఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధి పనులను ఏడు సంవత్సరాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో అనేక అభివృద్ధి పనులు చేసి చూపించారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం రోజు నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతా ఉంటే కళ్ళుండి చూడలేదా... చూసినా కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు మాట్లాడినా మా ప్రభుత్వం తీసుకొచ్చిన పనులంటూ గొప్పలు చెప్పుకోవడం తప్పా... చేసింది ఏం లేదన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేయకుండా అడ్డుకున్నదెవరని మండి పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పనులు ఎందుకు ప్రారంభించలేదని సూటీగా ప్రశ్నించారు. మా నాయకులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్ నుంచి వరంగల్ జాతీయ రహదారి ఏ విధంగా రూపుదిద్దుకుంటుందో కళ్లముందే కనిపిస్తోందని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా పనులు జరుగుతున్నాయని మరో ఆరు మాసాల్లో కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కరీంనగర్ టూ జగిత్యాల ప్రధాన 2,395 కోట్ల రూపాయలతో అన్ని రకాల అనుమతులు తీసుకొని, దాదాపు 300 ఎకరాల భూమి ల్యాండ్ అక్విజిషన్ కింద పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే సగం మందికి పైగా డబ్బులు చెల్లించి, పూర్తి స్థాయిలో అనుమతులు పొంది, పనులు ప్రారంభించడానికి ఈ ప్రాజెక్టు సిద్ధంగా ఉందన్నారు. 2016లోనే వీటికి అనుమతులు వచ్చాయని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం శోచనీయం అన్నారు. 2016 నుండి పనులను ఎవరు ఆపారో చెప్పాలని డిమాండ చచేశారు. ప్రతిపాదనలు పంపినంత మాత్రాన మా హయాంలోనే అనుమతులు వచ్చాయి, మా హయాంలోనే పనులు ప్రారంభమయ్యాయి అని చెప్పుకోవడం చాలా శోచనీయం అన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడటం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం మానుకోవాలని మండి పడ్డారు. నరెంధ్ర మోడి నాయకత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నియోజకవర్గానికి అనేక రకాల ప్రాజెక్టులు తెచ్చి... అభివృద్ధిలో ముందుకు పోతుంటే... దాన్ని చూసి జీర్ణించుకోలేక చౌకబారు మాటలు మాట్లాతుతున్నారని ధ్వజమెత్తారు. 5 సంవత్సరాలు శాసన సభ్యులు గా పనిచేన సుంకె రవిశంకర్ లాంటి వ్యక్తి మాట్లాడటం విచారకరం అన్నారు. రెండు జాతీయ రహదారులను దాదాపు 6 వేల కోట్ల ్పై చిలుకు నిధులతో సాధించిన ఘనత మా నాయకులు బండి సంజయ్ దన్నారు. త్వరలోనే మంత్రి నితిన్ గడ్కరీ వచ్చి పనులు ప్రారంభం చేసే అవకాశం ఉందని తెలిపారు. 8 వందల కోట్ల సీఆర్ఎఫ్ నిధులు తెచ్చి నియోజకవర్గం లోని ప్రధాన రోడ్ల సమస్యల పనులు చేపట్టిన ఘనత బండి సంజయ్ దన్నారు. చొప్పదండి నుండి మల్యాల రోడ్డుకు 50 కోట్ల నిధులతో పనులు ప్రారంభం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో లోయర్ మానేరు డ్యాంలో గన్నెరువరం నుండి కరీంనగర్ వరకు 70 కోట్లతో అధునాతన వంతెన పనులు ప్రారంభం చేయబోతున్నట్లు తెలిపారు. 150 కోట్ల రూపాయల తో రైల్వ ఓవర్ బ్రిడ్జ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్ధి కోసం యూసిఎఫ్ కింద 840 కోట్ల రూపాయలు తెచ్చి పనులు జరిపించే ఘనత సంజయ్ కి దక్కిందన్నారు. స్మార్ట్ సిటీ మేం తెచ్చామంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని... స్మార్ట్ సిటీ ప్రాజెక్టు వంద నగరాలకు ఇచ్చిందని... అందులో తెలంగాణ రాష్ట్రం లో కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు దక్కిందన్నారు. నరెంధ్ర మోడి నాయకత్వం లో కేంద్రం నుండి నిధులు విడుదల చేయించి... స్మార్ట్ సిటీ పనులు పూర్తి చేయించిన ఘనత కేవలం బండి సంజయ్ కే దక్కిందన్నారు. వారి నాయకత్వంలో పనులు పూర్తై కరీంనగర్ నగరం సుంధరంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇటీవల కరీంనగర్ కు తెచ్చిన యూసిఎఫ్ స్కీంను కూడ మీమే తెచ్చామంటరో ఏమో... అని ఎద్దేవ చేశారు. కరీంనగర్ నగరంలో విలీన శివారు గ్రామాల డివిజన్ల సమస్యలు, డంపుయార్డు సమస్యను పరిష్కరించాలనే గొప్ప ఉద్దేశంతో కేంద్రాన్ని మెప్పించి యూసిఎఫ్ స్కీం నిధులు తెచ్చారని కొనియాడారు. 277 కోట్ల రూపాయల నిధులతో అమృత్ పథకంలో త్రాగు నీటి కొరతను శాశ్వతంగా దూరం చేసి... ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ నగర ప్రజలు సురక్షిత నీరు త్రాగుతున్నారంటే అది మంత్రి బండి సంజయ్ దూర దృష్టి అన్నారు. సామాజిక బాధ్యత గా సిఎస్ఆర్ స్కీంలో దాదాపు 20 వేల సైకిళ్ళను ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు అందించిన చరిత్ర బండి సంజయ్ దన్నారు. మీ ప్రభుత్వం లో మంత్రులు, ఎమ్మెల్యే లకు ఇలాంటి ఆలోచన ఎందుకు రాలేదని మండి పడ్డారు. పేద ప్రజలు వేల రూపాయలు కట్టి జిమ్ముకు వెల్లి ఆరోగ్యం కాపాడుకోలేరని... ప్రజల ఆరోగ్యం కోసం సి.ఎస్.ఆర్(జూ=) నిధులతో నగరంలో 18 చోట్ల ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేసిన ఘనత మంత్రి బండి సంజయ్ దన్నారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో ఇలాంటి సామాజిక కార్యమాలు మా మంత్రి చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. హుజూరాబాద్ లాంటి పెద్ద ప్రాంతంలో 8 కోట్ల కేంద్ర ప్రభుత్వం నిధులతో క్రీడాకారుల కోసం సింథటిక్ ట్రాక్ మంజూరు చేశారని తెలిపారు. క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలనే గొప్ప ఆలోచనతో పని చేస్తున్న నాయకులని కొనియాడారు. పేద ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య పరికరాలు లేవని ముందు చూపుతో అన్ని హాస్పిటల్స్ లో కోట్లాది రూపాయల తో అధునాతన వైద్య పరికరాలను అందించిన ఘనత బండి సంజయ్ కే దక్కిందన్నారు. ఒక వైపు సామాజిక భాధ్యత... మరో వైపు అభివృద్ధి పేరుతో ఏ నాయకులు చేయని విధంగా పనులు చేస్తున్నారని వెల్లడించారు. చేసే అభివృద్ధి ని ఓర్వలేక, జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు అవకాలు చవాకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజల కల్ల ముందు ఉన్న వాస్తవాలను గమనించి... అభివృద్ధి కి సహకరించాలని సూచించారు. ఎలాంటి వాఖ్యలు చేసిన ప్రజల నుండి బండి సంజయ్ మీద ఉన్న అభిమానాన్ని ధూరం చేయలేరని అన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి నిధులు ఏన్నో తెచ్చి... గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటారని తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో 51వ డివిజన్ కార్పొరేటర్ బండారి వేణు,36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్, 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్మ-శ్రీనివాస్,39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్,43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్,37వ డివిజన్ కార్పొరేటర్ కె ఎపిపి చంద్ర, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ,బీజేపీ నాయకులు,బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు..



సదానందం కు జన్మదిన శుభాకాంక్షలు



మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు


# మాటలకి పరిమితం కాకుండా ప్రకృతి కాపాడడానికి మొక్కలు నాటాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ పట్టణంలోని డీర్ పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా , పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ , డిఎఫ్ఓ సత్యనారాయణ, కార్పొరేటర్లు ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు,

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ....

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు .అందరం మాటలకి పరిమితం కాకుండా ప్రకృతి కాపాడడానికి మొక్కలు నాటాలి..ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో మనం అందరికీ మార్గదర్శకంగా దిక్సూచిగా ఉండాలి..ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది ప్రజలు సహకారం ఉంటేనే విజయవంతం అవుతుంది. గత సంవత్సరం సిద్దిపేట జిల్లాలో అటెండర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు దాదాపు 11 వేల మంది ఒకేసారి మొక్కలు నాటారు..ఇక్కడ కూడా అలాంటి కార్యక్రమం చేపట్టాలి.మా హుస్నాబాద్ నియోజకవర్గంలో 280 మహిళా సంఘాలకు 13 రకాల స్టీల్ వస్తువు కిట్లు 300,400,500 కిట్స్ ఒక్కో మహిళ సంఘానికి ఇవ్వడం జరిగింది.. నియోజకవర్గంలో దాదాపు 70 వేల ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది .500 హోటల్ లలో స్టీల్ గ్లాస్ పంపిణీ చేయడం జరిగింది..అత్యుత్తమ మున్సిపాలిటీ లో హుస్నాబాద్ సూర్యాపేట తో కలిసి ఈరోజు అవార్డు అందుకుంటుంది..పర్యావరణాన్ని రక్షించడానికి మొక్కలు నాటే కార్యక్రమం కోసం మా నియోజకవర్గంలో ఒక్కో గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకున్నాం.. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం..అందులో కరివేపాకు ,మునగ ,జామ లాంటి మొక్కలు నాటాలి..అవెన్యూ ప్లాంటేషన్ ,హౌసింగ్ ప్లాంటేషన్ ఎక్కడ స్థలం దొరికితే అక్కడ మొక్కలు నాటాలి.నేను విద్యార్థి గా ఉన్నప్పుడు ఝుష్ట్ర శీఅవ జూశ్రీఖిత్ శీఅవ కార్యక్రమాన్ని చేపట్టాం..ఢిల్లీ మాదిరి హైదరాబాద్ కాలుష్యంగా మరవద్దని ప్రభుత్వం వజ పాలసీ తీసుకొచ్చింది.. దాదాపు 1200 కోట్లు టాక్స్ మినహాయింపు ఇవ్వడం జరిగింది..గతంలో చరిత్ర లో నిలిచిపోయే విధంగా అశోకుడు రోడ్లకు ఇరువైపున మొక్కలు నాటించెను అని ఇప్పటికీ చదువుతున్నాం.. నర్సరీ లో లక్షలాది మొక్కలు ఉన్నాయి.. 3500 హెక్టార్ లలో మొక్కలు ఉన్నాయి..రోడ్లకు ఇరువైపుల ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలి.ఈ సంవత్సరం ఎల్ నినో వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.. నీటి కొరత కరువులు రాకుండా వర్షం నీటిని కాపాడుకోవడానికి ఇంకుడు గుంతలు పట్టణాల్లో ప్రతి ఇంట్లో స్పూర్తిదాయకంగా చేపట్టాలి..ప్రకృతిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది.. అందరూ మొక్కలు నాటడం మన బాధ్యత.వృక్షో రక్షతి.. రక్షితఃప్రధాన మంత్రి అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని అన్నారు.. మీరు ప్రతిజ్ఞ చేయడం కోసం మొక్కలు నాటి చూపెట్టాలి.

పర్యావరణ పరిరక్షణకు మనమందరం బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని డీర్ పార్కులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. వచ్చే నాలుగు నెలల్లో విరివిగా మొక్కలు నాటేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. నాణ్యమైన మొక్కలను నర్సరీలో పెంచుతున్నామని అన్నారు. కాలుష్య రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని పేర్కొన్నారు .

సీపీ మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు కోసం మొక్కలు నాటినట్లు.. మనం భావితరాల కోసం మొక్కలు నాటి మంచి వాతావరణం అందించాలని పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలిక పరిధిలో ఆరు నర్సరీలు ఏర్పాటు చేశామని.. ఇంటింటికి మొక్కలు అందిస్తామని 7.50 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ మాట్లాడుతూ.. అవర్ క్లైమేట్ అవర్ ఫ్యూచర్ నేచర్ ఈజ్ ఇన్స్పిరేషన్ అని థీమ్ తో ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పార్కుల్లో మొక్కలు నాటాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు పాఠశాలల్లో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ లోనే వినియోగిస్తున్నట్లు తెలిపారు. మనం ఏదోరకంగా పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు.

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించడం ముఖ్యమని.. కాంక్రీట్ జంగిల్ కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. అనంతరం పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగంతో నష్టాలు, పచ్చదనం ప్రాముఖ్యత వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ హెడ్ కోటర్స్‌లో పార్కులో మొక్కలు నాటిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు




ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మాం కే నామ పే ఏక పేడ? (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా 42వ డివిజన్ భగత్ నగర్ లోని జిల్లా పరిషత్ హెడ్ కోటర్స్ లోని పార్కులో మొక్కలు నాటు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు . ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు గారు మాట్లాడుతూ మొక్కలు నాటడం మరియు నాటిన మొక్కలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. చెట్లు పెట్టే బాధ్యత కేవలం నగరపాలక సంస్థ లేదా ప్రభుత్వ సంస్థలది మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి పెంచాలని ఆయన కోరారు. చెట్లు దేనికో అడ్డంగా ఉన్నాయని వాటిని నరికివేయడం చాలా దురదృష్టకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చెట్టు ఉంటే అది మనకు నీడను, పండ్లను మరియు పూలను ఇస్తూ ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. చాలా మంది మొక్కలు నాటడం పట్ల ఆసక్తి చూపకపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. దీనివల్ల సకాలంలో వర్షాలు కురవకపోవడం, ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం మరియు భూగర్భ జలాలు (గ్రౌండ్ వాటర్) పెరగకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సంవత్సరం ఎల్ నినో (El Nino) ముప్పు పొంచి ఉందని మరియు వాతావరణం సహకరించకపోవచ్చని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వర్షాలు సకాలంలో రాకపోతే రైతాంగానికి, ప్రజల త్రాగునీటికి మరియు పశువులకు మంచి నీటి వసతి దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. పర్యావరణ దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ ఒక ప్రతిజ్ఞ తీసుకొని, వీలైన చోటల్లా మొక్కలు నాటాలని మరియు మంచిగా ఉన్న చెట్లను నరకకూడదని ఆయన పిలుపునిచ్చారు. సకాలంలో వర్షాలు కురవాలన్నా, మంచి వాతావరణం ఏర్పడాలన్నా ప్రకృతి ప్రేమికులతో పాటు ప్రజలందరూ సహకరించాలి. చివరగా, ఆయన ప్రజలందరికీ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ కార్యక్రమంలో మరొక ముఖ్యమైన ఘట్టం చోటుచేసుకుంది. వాసవి క్లబ్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా “జూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం” నిర్వహించడం జరిగింది. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను విడనాడి, పర్యావరణ అనుకూలమైన జూట్ బ్యాగులను వాడాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ ప్రజలు,మహిళలు,నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రకృతి స్ఫూర్తితో పర్యావరణ హిత హరిత జీవనశైలిని అలవర్చుకుందాం




**జనసైన్యం సిటి**

ప్రకృతి నుంచి స్ఫూర్తిని పొందుతూ, సానుకూల వాతావరణం కోసం, ఉజ్వల ఆరోగ్యకర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ హరిత ఆలోచనలతో తమ జీవనశైలిని మార్చుకోవాలి ప్రముఖ రచయిత, కాలమిస్ట్, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జ్యోతినగర్-కరీంనగర్ పార్కులో కెడిఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి మాట్లాడుతూ మనం అడగకనే మనకు గాలి, నీరు, నేలను అణదిస్తున్న ప్రకృతి సమతుల్యతకు విఘాతం కలిగిస్తే రాబోయే రోజుల్లో గడ్డు పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. భూమాతపై హరిత తివాచీలు పరచడం, అడవుల నరికి వేతను నిషేధించడం, హరిత ఆలోచనలను ప్రచారం చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం, సంప్రదాయేతర ఇంధనాలను వినియోగించుకోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శుద్ధి చేయటం లాంటి పలు చర్యలు తీసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్ఏ ఆరెపల్లి మోహన్,సిరిసిల్లా డిటిఓ డి. శ్రీనివాస్‌లు ముఖ్య అతిథిలుగా హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెజిఆర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. యశ్వంత్ రెడ్డి, కార్యదర్శి జయానంద్?, శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు డి. తిరుపతి రెడ్డి, ప్రముఖ పిల్లల వైద్యులు డా: శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా: వి. శ్రీనివాస్, రమణా రావు, రామారావు, అడ్వకేట్ విక్రం రెడ్డి తదితరులు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో బాలికలు, మహిళలు మొక్కలు నాటి ప్రధాన ఆకర్షణగా నిలిచారు.

## వైద్యం మరియు విద్య వ్యాపారానికి వ్యతిరేకంగా పోరాడుదాం.

### జూపాక శ్రీనివాస్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి.



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా వైద్యం మరియు విద్య వ్యాపారం కొనసాగుతుంది ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టరాజ్యంగా ధనార్జన దేయంగా ప్రవేట్ కార్పొరేట్ సంస్థలు పేద ప్రజలను ఫీజుల రూపంలో ఇచ్చులివిడిగా దోసుకుంటున్నాయి నిబంధనలు పాటించని హాస్పటల్ పైన ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పైన సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదు నిర్లక్ష్యంగా విధులు నిర్వహించకుండా ఉంటున్న అధికారుల పైన కలెక్టర్ గారు స్పందించి విచారణ జరిపి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అదేవిధంగా నిబంధనలు పాటించని హాస్పటల్ పైన ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం కరీంనగర్లో జరుగుతున్న ప్రతి విషయం పేపర్లో సోషల్ మీడియాలో రోజు ప్రచారం అవుతున్న ఎలాంటి నిబంధనలను పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న యాజమాన్యం పైన కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థి తల్లిదండ్రులు వామపక్ష పార్టీలు కలిసొచ్చే వారితో అందరితో కలిసి ఐక్య ఉద్యమాలు విద్యా వైద్య వ్యాపారానికి వ్యతిరేకంగా చేపడతామని తెలియజేస్తున్నాం.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శిశు మందిర్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ పంపిణీ



**జనసైన్యం సిటి**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పండ్ల మొక్కలను నాటి, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి, పర్యావరణ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆచార్యులు విద్యార్థులకు సూచించారు.

"ఒక్క విద్యార్థి - ఒక్క మొక్క" అనే నినాదంతో స్థానిక అంబేద్కర్ స్టేడియంలో సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో ఈ సీడ్ బాల్స్‌ను ఖాళీ ప్రదేశాల్లో వేయడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని, ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశం Climate Action - Now for Climate అని పేర్కొంటూ, భూమిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, డీవైఎస్‌వో ఉట్కూరు శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్దండి దామోదర్, బైరి శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సంపత్, సూర శివశంకర్, నాగరాజు, పాఠశాల కమిటీ సభ్యులు కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్‌రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్‌దయాల్, అప్పిడి వకులదేవి, ఆచార్య బృందం, విద్యార్థులు మరియు పలువురు పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

## రూఫ్ గార్డెనింగ్ చేద్దాం - బహుళ ప్రయోజనాలు పొందుదాం !

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

(06 జూన్ "వరల్డ్ గ్రీన్ రూఫ్ డే" లేదా "ప్రపంచ హరిత పైకప్పు దినోత్సవం" సందర్భంగా)



పర్యావరణ విధ్వంసం కొనసాగుతోంది. భూమాతను కాలుష్య భూతం చుట్టేస్తున్నది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాత ఊపిరులను ఆపేస్తున్నాయి. భూమాతకు ప్రకృతి కట్టిన హరిత చీరలు పలుచబడుతున్నాయి. అడవులు తరిగి పోతున్నాయి. కార్చిచ్చులు కమ్మేస్తున్నాయి. గాలి కాలుష్యం ఊపిరితిత్తులను బాధిస్తోంది. నేలంతా నిస్సారమై ఎడారీకరణకు దారులు పడుతున్నాయి. జల వనరులు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండుతున్నాయి. ఇలాగే నేటి తరం నిర్లక్ష్యం చేస్తే రేపటి తరాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని మరిచిపోతున్నాం. మనం చేయవలసిన చిన్న చిన్న పర్యావరణ హిత చర్యలకు శ్రీకారం చుడదాం. మన ఇంటిని కూడా హరిత చీరలతో కప్పేద్దాం. ఇంటి ముందు లేదా ఇంటి వెనక లేదా పైకప్పు (రూఫ్)ను కూడా మొక్కలు నాటి మన గృహాన్ని నందనవనంగా మార్చడానికి కార్యాచరణ మొదలు పెడదాం.

**రూఫ్ గార్డెనింగ్‌తో బహుళ ప్రయోజనాలు:**

ప్రతి ఒక్క గృహ యజమాని విధిగా తన ఇంటి పైకప్పు ప్రాంతంలో మొక్కలు నాటి బహుళ ప్రయోజనాలు పొందాలనే అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 06 జూన్ రోజున "ప్రపంచ హరిత పైకప్పు దినం" లేదా "వరల్డ్ గ్రీన్ రూఫ్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. 05 జూన్ రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్న వేళ మరుసటి రోజుననే ప్రపంచ హరిత పైకప్పు దినం రావడం విశేషంగా గుర్తు చేసుకోవాలి. 2026 ప్రపంచ హరిత రూఫ్ దినోత్సవం ఇతివృత్తంగా "ప్రకృతి లేదా నేచర్" అనే అంశాన్ని తీసుకొని పట్టణ ప్రాంతాల్లో హరిత క్షేత్రాలు, జీవ వైవిధ్యం, జీవ వ్యవస్థల పునరుజ్జీవనం గూర్చి ప్రచారం చేయడం జరుగుతోంది. రూఫ్ గార్డెనింగ్‌తో వాతావరణ ప్రతికూల మార్పులను అరికట్టడం, పట్టణాల్లో ఉష్ణోగ్రతలను తగ్గించడం, ఇల్లంతా చల్లదనం ఆవహించడం, పలు రకాల జీవులను ఆవాసాలు ఏర్పడడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం, ఇళ్లు సౌందర్యంగా మారి మానసిక ఉల్లాసం కలగడం, కూరగాయలు లేదా పండ్లు లేదా పూల మొక్కలతో ఆర్థిక వెసులుబాటు కలగడం,కార్బన్ ఉద్గారాల తగ్గడంతో భూతాప అదుపుకు మార్గం సుగమం కావడం, గాలి నాణ్యత పెరగడం, ఎక్కువైన నీటిని తీసుకోవడం, దుమ్ము దూళిని అడ్డుకోవడం, గార్డెనింగ్ పనులతో వ్యక్తిగత ఆరోగ్యం పరిరక్షించ బడడం, కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకోవడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి.

ఇప్పటికే తమ ఇంటి పైకప్పుల్లో మొక్కలు నాటిన వారు మరింత శ్రద్ధ తీసుకోవాలని, మొదలు పెట్టని వారు నేడే రూఫ్ గార్డెనింగ్ పనులకు శ్రీకారం చుట్టాలని కోరుకుందాం. మన ఇంటి పైకప్పు లేదా రూఫ్‌ను హరిత చీరలతో కప్పేద్దాం. గృహ నిర్మాణ సమయంలోనే రూఫ్ గార్డెనింగ్‌కు అనుకూలంగా నిర్మాణాలు చేపడదాం. మన ఇంటిని నందనవనంగా మార్చుకుందాం. మన ఇంట్లోనే ఆరోగ్యకర కూరగాయలు/పండ్లు/పూలను పండిద్దాం. ప్రతి రోజు మన ఇంటి పైకప్పులో ఉన్న మొక్కలతో ముచ్చట పెడదాం, మానసిక ఆనందాన్ని పొందుదాం, ఇరుగు పొరుగుకు ఆదర్శంగా నిలుద్దాం

## ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల కు రాష్ట్రస్థాయి పర్యావరణ పురస్కారం

**జనసైన్యం సిటి**




శుక్రవారం తెలంగాణ కాలుష్యం మండల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పర్యావరణ హిత ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రస్థాయి అత్యుత్తమ కళాశాలగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల స్వయంప్రతిపత్తి ఎంపికైనది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని రాష్ట్ర పర్యావరణం, అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ. అందుకున్నారు. అటవీ శాఖ మంత్రివర్యులు కళాశాల పర్యావరణహిత కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రశంసించారు. మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలను విస్తృత స్థాయిలో స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర సహాయ ఆచార్య డాక్టర్ పడాల తిరుపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీశీ ఐఏఎస్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి గుగులోతు రవి ఐఏఎస్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ప్రొఫెసర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వరరావు, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సత్యనారాయణ, విజయలక్ష్మి పాల్గొన్నారు . ఈ సందర్భంగా కళాశాల లో మొక్కల సంరక్షణ కోసం కృషి చేస్తున్న డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రధాన ఆచార్యులు పేర్కొన్నారు . ఈ అవార్డు కళాశాల సిబ్బందికి ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషి కి దర్పణం అనీ, అభినందించారు. భవిష్యత్తులో పర్యావరణ సంరక్షణ కోసం మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు తర్వాత డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ లు నితిన్ పాఠక్, తాళ్లపల్లి రాజయ్య, పరీక్షల నియంత్రణ అధికారి వృక్ష శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ తిరు కోవెల శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ మల్లారం శ్రీనివాసరెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హరిజ్యోతి కౌర్, అంబేద్కర్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మామిడిపల్లి సత్య ప్రకాష్, పరిపాలన అధికారి ఉమారాణి, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ మీసాల మల్లారెడ్డి, డాక్టర్ తాండ్ర కరుణాకర్, యు జి సి మరియు పీజీ కోఆర్డినేటర్ మధు రాజేష్, ఆసంపల్లి నాగరాజు, తదితరులు బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు. ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ఈ పురస్కారం సాధనలో డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి, ఎకో క్లబ్ అధికారులు వాలంటీర్లు, వివిధ శాఖ అధిపతులు బోధనేతర సిబ్బంది వారి సహకారంతో సాధ్యమైందని పేర్కొన్నారు.

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అలాగే నీటిని పొదుపుగా వాడి భావితరాలను కాపాడవలసిన సామాజిక బాధ్యత అందరిదని తెలిపారు. అనంతరం 24వ డివిజన్ లోని మెహర్ నగర్ లో ఆసరా ఫౌండేషన్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్.గోపి కృష్ణ, సభ్యులుఏ. శ్రీపాల్ రెడ్డి, ఎం. నవీన్, ఎం.గోపీనాథ్ రెడ్డి, టి. ప్రజ్వల్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# జీవన రాగం

మనిషి కోరికల పుట్ట
ఉన్నత జీవితం కోసం
ఉవిళ్ళు ఊరుతాడు
ఆశయాల సాధనకు
ఆరాటపడతాడు
ఇతరులతో పోల్చుకొని
ఆర్థికంగా ఎదగడానికి
మీపోటీ పడతాడు
అడ్డదారుల్లో అధికారాన్ని
చెలాయిస్తాడు
మోసం కుట్రలతో
మాయ మాటలతో
మనుషులను వంచిస్తాడు
నిరాశ నిస్పృహలల్లో జీవిస్తూ
చీకటిని చేధించి జీవితాన్ని
ఉన్నతంగా మార్చుకోవడానికి
ప్రయత్నిస్తాడు
నేటి ఓటమి రేపటి గెలుపుకు
పునాది అనే ఆశతో ఆగిపోకుండా
ముందుకు సాగుతాడు
కదిలే కాలంతో పాటు కదులుతూ
కష్టాల కడలినిదాటి సుఖాల
బాటలో పయనించాలని
తాపత్రయపడతాడు
గతంలో జరిగిన తప్పుల
నుండి పాఠాన్ని నేర్చుకోవాలి
వర్తమానంలో జీవించి
జీవితాన్ని ఉన్నతంగా
మలుచుకోవాలి
ప్రగతిశీల ఆలోచనలతో
ముందడుగు వేయాలి
లక్ష్య సాధనకు నిరంతరం
ముందుకు సాగడమే
నీ గమ్యమై ఉండాలి
ఆలస్యాన్ని వీడి శ్రమను
తోడు చేసుకోవాలి
నమ్మకమే పెట్టుబడిగా
నాణ్యమైన జీవితాన్ని గడపాలి
సమస్య పరిష్కారసామర్థ్యాన్ని
పెంచుకోవాలి
నీ శక్తిని మాటల్లో కాదు
చేతల్లో చూపించు
అప్పుడు మారుతుంది
నీ జీవితపు తీరు
మనుషులను ప్రేమిస్తూ
పరోపకారమే ధ్యేయంగా
సహనమే జీవన రాగంగా
మానవీయతే మార్గంగా
విజయం సాధన కాంక్షతో
ముందుకు సాగాలి
కోరిన వారికి సహాయం చేస్తూ
నమ్మకమే ఆయుధంగా
సంతృప్తితో బతకడమే
అసలైన జీవితం
నిరంతర శ్రమతో
నీ భవితవ్యాన్ని మార్చుకో
నిందలను మోస్తూ పొగడ్తలకు
పొంగిపోయి గమ్యాన్ని మరువకు
విమర్శలను నీఎదుగుదలకు
సాధనంగా మార్చుకో
సమయపాలన సంకల్పశక్తి
కార్యసాధన క్రియాశీలతే
నీతోడుంటే ఉన్నత స్థానం
చేరుకుంటావు
ధనం కన్న వ్యక్తిత్వం మిన్న
వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటే
జీవితం ఆదర్శమౌతుంది
నీతి నిజాయితీ నీ జీవన రీతి
అవుతే చరిత్రలో చిరస్మరణీయ
స్థానంలో నిలిచిపోతావు
భావి తరాలకు స్ఫూర్తిదాతవై
మిగిలిన పోతావు



నేదునూరి కనకయ్య

# తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలో భాగంగా జెండా ఆవిష్కరణ




కరీంనగర్ నియోజకవర్గంలో 24వ డివిజన్ లో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలో భాగంగా డివిజన్ నాయకుడు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని గుండు హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జెండాను ముఖ్యఅతిథిగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.జెండా ఆవిష్కరణ అనంతరం గుంజపడుగు వరప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో ఉత్సాహభరితంగా నాయకులు టిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేస్తూ తెలంగాణ రక్షణ సేన విధానమైన పంచజన్యాల కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకవెళ్లాలి అని కవితక్క నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ ప్రవేశపెట్టిని విధంగా ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అనే కార్యక్రమాలను కవితమ్మ ప్రజల ముందుకు తీసుకురావడం జరిగిందని. ఏ కుటుంబమైనా ఆర్థికంగా చితికి పోవడానికి రెండో ప్రధాన కారణాలు అందులో ఒకటి ఒకటి విద్య మరొకటి వైద్యం ఏ చిన్న సమస్యతో హాస్పటల్ కు వెళ్లిన లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి చూస్తున్నాము. అదేవిధంగా ఒకటోవ తరగతి పిల్లవాడికి కూడ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న విద్య దోపిడీ తెలంగాణలో కొనసాగుతుంది ప్రభుత్వ నియమం నిబంధనలు పాటించకుండా కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు పెంచుతూ విద్యను వ్యాపారంగా మార్చిన పరిస్థితిని మనం చూస్తున్నాం అందుకే కవితక్క నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత పంచజన్యం లో భాగంగా ఉచిత వైద్యం ఉచిత విద్యతో పాటు రాష్ట్రంలో రైతుల సమస్యలను పరిష్కరించి రైతే రాజు అనే విధానంతో ముందుకు పోతామని కవితక్క ప్రకటించిన విధంగా యువకులకు తెలంగాణ ఉద్యమకారులకు నాలుగు లక్షల ఉద్యోగాలను ఇస్తామని చెప్పి యువతే లక్ష్యంగా యువత సంక్షేమ కార్యచరణగా కవితమ్మ పంచ జన్యాలో భాగంగా యువతకు పెద్దపీట వేయడం జరిగింది. అదేవిధంగా సామాజిక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి నమ్మబలిని ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్ ను గాలికి వదిలేసిన పరిస్థితిని మనం చూస్తున్నాము. ఇంకా విచిత్రం ఏంటంటే గతంలో కంటే కూడ రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కూడ వారికి దక్కుతుందని అన్నారు అందుకే కవితమ్మ నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడితే కచ్చితంగా సామాజిక న్యాయంలో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలతో పాటు రాష్ట్ర బడ్జెట్లో వారి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయింపు కూడ జరుగుతుందని సమాజంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించి రాజకీయంగా కూడ సమాన అవకాశాలు అందిస్తామని కవితమ్మ ఇదివరకే ప్రకటించి ఉన్నారు. పంచజన్య కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కవితమ్మ ముందుకు పోతుందని వారు అన్నారు. మరి ఎటువంటి పరిస్థితులలో ఈ పంచజన్య కార్యక్రమాలను జెండా పండుగ వేదికగా విస్తృతమైన ప్రచారాన్ని కల్పించాలని ప్రజలకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలకు గుంజపడుగు హరిప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, ఆదివాసి భాగం జిల్లా అధ్యక్షుడు కుతాడు శ్రీనివాస్, నియోజకవర్గ అబ్జర్వర్ మల్లారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షులు చెన్నమల చైతన్య, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కొండపాక రాకేష్, ఎండి రజి, పూసల పవన్, నూనె చరణ్, మహిళా నాయకురాలు కాంతాల రోజారెడ్డి, జంగా అపర్ణ, కుతాడి రజిత, ద్యావ శారద, కళ్యాణి వివిధ కుల సంఘాల నాయకులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పర్యావరణ దినోత్సవం



**జనసైన్యం సిటి**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ మోడీ రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల లో మొక్కలు నాటారు.కార్య క్రమంలో ఉప సర్పంచ్ కట్ల రాములు, పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్,వార్డు సభ్యులు తడగొండ రాజు, బక్కశెట్టి రాజయ్య,మహిళా సంఘం అధ్యక్షురాలు బక్కశెట్టి స్వప్న , కోటగిరి సులోచన ఆశ వర్కర్లు సులోచన , శంకరమ్మ సీ ఎ లు బొడ్డు వనజ ,తడగొండ రజిత,నీలం పరశురాములు తది తరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో ఏసీబీకి చిక్కిన సర్వేయర్




భూమి సర్వే కోసం రూ.10 వేల లంచం తీసుకుంటూ సైదాపూర్ మండల సర్వేయర్ కుమారస్వామి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. తన ప్రైవేట్ అసిస్టెంట్ తీగల రాజేశ్ ద్వారా లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. కుమారస్వామి, రాజేశ్తో పాటు మరో ప్రైవేట్ అసిస్టెంట్ వంగ విహిత్ రెడ్డిని అరెస్టు చేసి, కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు.

# వ్యవసాయత కార్మికులకు ఇస్తామన్న 12000 ఎందుకు లేదు




రాష్టంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా పెద్ద పెద్ద బహిరంగ సభలు పెట్టి మేము ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని గొప్పలు చెప్తున్నారూ. మరి ఈ ప్రణాళికలో వ్యవసాయతల కార్మికులకు సంవత్సరానికి ఇస్తామన్న 12,000 రూపాయలు ఎంతమందికి ఇచ్చారో ఎందుకు చూపెట్టడం లేదని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు?. ఈరోజు జిల్లా ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు 420 హామీలు ఇచ్చిందని వాటిని విస్మరించి ఏ విధంగా ప్రగతి ప్రణాళిక సాధించామని చెబుతారని అన్నారు. ఉపాధిహామీ కార్మికులకు సంవత్సరానికి 250 రోజులు పని కల్పిస్తామన్నారు .పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. పెన్షన్ 2000 నుంచి 4000 పెంచుతామన్నారు. దాని ఊసే ఎత్తడం లేదు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు ఏ ఒక్క జిల్లాలో కూడా ప్రభుత్వ భూమిని లేదా ప్రభుత్వయితర భూమిని గుర్తించి ఈ 99 రోజుల ప్రణాళికలో ఎక్కడ కూడా ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చినట్టు దాఖలాలు లేవని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా ప్రజల పైన పెట్రోల్, గ్యాస్ డీజిల్ ,సిఎన్జి గ్యాస్, లపై ధరలు పెంచి నడ్డి విరుస్తుంది. లక్షల కోట్ల రూపాయల విలువ చేసే బంగారాన్ని విదేశాల్లో అమ్ముతుంది. లక్షల కోట్ల రూపాయల రాయితీ బడా కార్పొరేట్ సంస్థలకు ఇస్తుంది. కానీ ఉపాధిహామీ కార్మికులకు ఇవ్వాల్సిన కూలి డబ్బులని ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది. పని ప్రదేశాలలో గత చట్టంలో ఉన్న సౌకర్యాలు పూర్తిగా తొలగించింది .ఈ విషయాల పైన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వరకే పరిమితం అయితది తప్ప కేంద్ర ప్రభుత్వం పైన ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. ఇటు రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కూడా ప్రజలని మాటలతో మోసం చేసి ప్రజల పైన భారాలు పడేటువంటి విధంగా తమ విధానాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన క్షేత్రస్థాయిలో ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ ఈ విధానం ఎండగడుతూ ప్రజలని సమరశీల పోరాటాలకు సంసిద్ధం చేస్తామని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలపై భారాలు వేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు మిరాల రవి, జిల్లా నాయకులు బిస వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్ 9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## లాసెట్‌లో స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన సాయి మణిదీప్ రెడ్డికి ఘన సన్మానం



**జనసైన్యం సిటి**

ఇటీవల విడుదలైన లాసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబర్చిన సాయి మణిదీప్ రెడ్డి గారిని తెలంగాణ రక్షణ సేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన యువ నాయకులు, మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, శాతవాహన యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్, జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య గారు మాట్లాడుతూ, పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క గారు మరియు జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ గార్ల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సేన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సాయి మణిదీప్ రెడ్డి సాధించిన ఈ ఘన విజయానికి ఆయన తల్లిదండ్రులు కొత్తిరెడ్డి మల్లారెడ్డి గారు, సౌమ్యలత రెడ్డి గారి ప్రోత్సాహం, కృషి, మార్గదర్శకత్వం ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. అలాగే మల్లారెడ్డి గారు హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ విద్యారంగానికి విశిష్ట సేవలు చేస్తున్నారని, అలాంటి విద్యా విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ర్యాంకు సాధించడం గర్వకారణమని అన్నారు. నిరుపేద విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర సేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్య, ఉపాధి లేదా ఇతర సమస్యల విషయంలో సహాయం అవసరమైనప్పుడు తమను సంప్రదిస్తే సాధ్యమైనంత మేరకు సహకారం అందిస్తామని చైతన్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు సబ్బు నాగరాజు, లింగంపల్లి శ్రీనివాస్, కొండపాక రాకేష్, మహమ్మద్ ఉమర్, నైతం మహేష్, బోడకుంట రమేష్, అక్షయ, ప్రశాంత్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ."అమ్మ పేరుతో ఒక మొక్క"ను నాటే గొప్ప మహత్తర శ్రీకారం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర



**జనసైన్యం సిటి**

పర్యావరణాన్ని రక్షించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని , పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ "మాకే నామ్ పర్ ఏక్ పేడ్ "(అమ్మ పేరుతో ఒక చెట్టు,) అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం , అమ్మ గౌరవార్థం , జ్ఞాపకార్థం ఒక చెట్టును పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనను ప్రజల్లో మోది రేకెత్తించారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా , ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని , ప్రధాని మోదీ పిలుపుమేరకు మాకే నామ్ పర్ ఏక్ పేడ్ (అమ్మ పేరుతో ఒక మొక్క ) నాటే కార్యక్రమం శుక్రవారం రోజున అలుగునూర్ పరిధిలోగల 133,134 పోలింగ్ బూత్ లో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో బిజెపి శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టిందని , ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా ప్రపంచంలోని అనేక దేశాలు విపరీతమైన సమస్యలతో కోట్టుమిట్టాడుతున్నాయనితెలిపారు. ప్రధానంగా ప్రపంచంలోని పలు దేశాలు యుద్ధాలు, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వ దూరదృష్టి వల్లే భారతదేశం ఆర్థికంగా స్థిరంగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా సామాన్యులపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభం తలెత్తే అవకాశాలు ఉన్నా, దేశంలో ఉన్న 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తూ 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉన్నా, అంతర్జాతీయ వేదికలపై మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాత్మక విదేశాంగ విధానం వల్ల దేశ సార్వభౌమాధికారానికి ఎటువంటి ఢోకా లేకుండా పోయిందని కొనియాడారు. అంతర్జాతీయ కంపెనీలు భారత్ వైపు చూసేలా 'మేక్ ఇన్ ఇండియా' పరిధిని పెంచుతూ, భవిష్యత్తులో రాబోయే ఆర్థిక సవాళ్లను తట్టుకునేలా దేశీయ పరిశ్రమలను కేంద్రం బలోపేతం చేస్తోందని ఆయన వివరించారు.

ప్రపంచంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా దేశాన్ని మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధం చేసిందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని బొంతల కళ్యాణ్ చంద్ర స్పష్టం చేశారు. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు సామాన్యుల ఆర్థిక భద్రత కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా బంగారంపై మితిమీరిన పెట్టుబడులు పెట్టడం కంటే దేశీయ పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా అటు కుటుంబానికి, ఇటు దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక భద్రతకు పొదుపే మార్గం అని, కేవలం బంగారం రూపంలోనే కాకుండా బ్యాంకులు, ప్రభుత్వ పొదుపు పథకాల ద్వారా డబ్బును దాచుకోవడం వల్ల ఆపత్కాలంలో త్వరగా ఉపయోగపడుతుందని తెలిపారు. భారతీయులు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడం వల్ల విదేశాల నుండి దిగుమతులు పెరిగి దేశ కరెన్సీపై భారం పడుతుందని, అదే సొమ్మును పొదుపు రూపంలో పెడితే దేశాభివృద్ధికి ఉపయోగపడుతుందని వివరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ ప్రజల రక్షణ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా తెలంగాణ విభజన రాజకీయాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రాంతీయ విద్వేషాలు , రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాజకీయాలు చేస్తుందని , ఇది తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదన్నారు. జనసేన అధినేత , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం , మంత్రులు , కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. ప్రభుత్వం విధించిన ఆంక్షలు , నిర్బంధాలతో తెలంగాణలో స్వేచ్ఛాయుత వాతావరణం లేదనే భావన ఏర్పడుతుందని ఏర్పడుతుందని , దీనివల్ల తెలంగాణ భవిష్యత్తుకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమేననే విషయాన్ని మరిచి కాంగ్రెస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఈ ప్రోగ్రాంలో బిజెపి బూత్ అధ్యక్షులు చిందం అంజి , నాయకులు కొత్తూరీ శ్రీనివాస్ , జయంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర మండలంలో ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గంగాధర మండలం మధురానగర్ లో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మధురానగర్ లోని రామాలయంలో ఎమ్మెల్యే గారి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి , అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ రూపురేఖలను మారుస్తున్నారని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయించారని, రైతు సంక్షేమమే లక్ష్యంగా సకాలంలో సాగునీరు అందిస్తూ, సరైన సమయానికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ చొప్పదండి ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్న ఎమ్మెల్యే గారికి దేవుడు ఆయురారోగ్యాలు ,ఉన్నత పదవులు ప్రసాదించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచ్ లు వేముల భాస్కర్, రామిడి రాజిరెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, రేండ్ల రాజిరెడ్డి, సాగి అజయ్ రావు, గుజ్జుల బాపురెడ్డి, రొమాల రమేష్, రాచమల్ల భాస్కర్, కడారి కనకయ్య, దూలం వీరేశం, అన్నాల్దాస్ శ్రీనివాస్, మేర్జ కొండయ్య, పెంచాల చందు, దూస రాజమౌళి, సింగదాసరి నారాయణ, దూలం శ్రీనివాస్, పిట్టల మల్లేశం, పిల్లి మహేష్, దోమకొండ మహేష్, ముచ్చె శంకరయ్య, బొడ్డు మహేష్, దోమకొండ కమలాకర్, శనిగరం నర్సయ్య, గంగాధర ప్రవీణ్, దాతు అంజి, తాళ్ల శ్రీనివాస్, తాళ్ల సురేష్, జారతి సత్తయ్య, గంగాధర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో రీచ్ హాస్పిటల్స్, కరీంనగర్‌లో అత్యాధునిక నేత్ర వైద్య విభాగం ప్రారంభం

**జనసైన్యం సిటి**



కరీంనగర్ ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక నేత్ర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక నేత్ర వైద్య (ఆఫ్తాల్మాలజీ) విభాగాన్ని ప్రారంభించినట్లు ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. నాగ సతీష్ కుమార్ తెలిపారు.

ఈ విభాగంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా. వంశీచక్ర శ్రీరామ్ (Ophthalmologist) సేవలు అందించనున్నారు. కంటి సంబంధిత అన్ని రకాల సమస్యలకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు, చికిత్సలు మరియు శస్త్రచికిత్సలు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ముత్యబిందు (Cataract), గ్లాకోమా (Glaucoma), మధుమేహం కారణంగా వచ్చే రెటీనా వ్యాధులు, కంటి ఎర్రబారడం, చూపు మందగించడం, పిల్లల కంటి సమస్యలు, సాధారణ కంటి పరీక్షలు తదితర సేవలు ఈ విభాగంలో అందించబడతాయి. ఈ సందర్భంగా డా. నాగ సతీష్ కుమార్ మాట్లాడుతూ, "కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు మెరుగైన నేత్ర వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అత్యుత్తమ వైద్య సేవలను స్థానికంగానే అందించాలనే ఉద్దేశంతో ఈ విభాగాన్ని ప్రారంభించాము. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం ద్వారా చూపును కాపాడుకోవచ్చు" అని అన్నారు.

కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నాణ్యమైన నేత్ర వైద్య సేవలను పొందాలని అపోలో రీచ్ హాస్పిటల్స్ యాజమాన్యం కోరింది. అపోలో రీచ్ హాస్పిటల్స్, కరీంనగర్‌లో ప్రత్యేక ఆరోగ్య పరీక్షల ప్యాకేజీలు అందుబాటులోప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అపోలో రీచ్ హాస్పిటల్స్, కరీంనగర్‌లో అత్యాధునిక ఆరోగ్య పరీక్షల ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. Apollo ProHealth Advanced Health Program లో భాగంగా పూర్తి శరీర ఆరోగ్య పరీక్షలతో పాటు ప్రముఖ నేత్ర వైద్య నిపుణుల ద్వారా కంటి వైద్య సంప్రదింపులు (Ophthalmologist Consultation) మరియు సమగ్ర కంటి పరీక్షలు (Eye Examination) అందించబడతాయి. అదనంగా గుండె సంబంధిత వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు Healthy Heart Program eT]jáTT Cardiac Screening Package ప్రత్యేక రాయితీ ధరల్లో అందుబాటులో ఉన్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుండె ఆరోగ్యాన్ని సమగ్రంగా అంచనా వేసే పరీక్షలు ఈ ప్యాకేజీల్లో ఉంటాయి. అలాగే శరీరంలోని వివిధ అవయవాలకు సంబంధించిన ఖచ్చితమైన నిర్ధారణ కోసం అత్యాధునిక MRI స్కానింగ్ ప్యాకేజీలు కూడా తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి నివారించేందుకు ప్రతి ఒక్కరూ రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని అపోలో రీచ్ హాస్పిటల్స్, కరీంనగర్ వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## కాలుష్యంతో మానవ మనుగడకు ముప్పు

**జనసైన్యం సిటి**

వాతావరణ కాలుష్యం మానవ మనుగడకు ముప్పుగా పరిణమి స్తోందని, మానవ తప్పిదాలు, ఆధునిక జీవన విధానం ఆచరణ, ప్లాస్టిక్ విస్తృత వినియోగం జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసి పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని, దీని నివారణకు విరివిగా మొక్కలు నాటాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పూసల ప్రభావతి రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ... చెట్లు ఉంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, విపరీతమైన ఎండలు, పర్యావరణ కాలుష్యం వంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే చెట్లను పెంచడం చాలా అవసరమన్నారు. తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనంతో నింపాలని కోరారు. రోజు రోజుకు దెబ్బతింటున్న పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాలిథిన్, ప్లాస్టిక్ట్ వాడకానికి దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన వాతావరణ నిర్మాణానికి సహకరించాలన్నారు. బావితరాలకు బంగారు భవిష్యత్ ను అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై నిరంతరం అధికారులు, ప్రజాప్రతి నిధులు అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం నింపాలని ప్రభావతి రెడ్డి కోరారు.






## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మక పేట్ ,తదితర గ్రామలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెక్కుల ను నాటారు. టాటా స్త్రైవ్ ట్రైనింగ్ సెంటర్ వద్ద తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్ లు మెక్కులను నాటీ విద్యార్థులకు మొక్కల వాటి ఆవశ్యకత పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు.అనతరం విధ్యర్డులకు బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశిరెడ్డి బస్కర్ రెడ్డి,ఎంపీ ఓ రామకృష్ణ, ఏపీఎం శంకర్, ట్రైన్ సెంటర్ ఆర్గనైజర్స్, టిఓటి విజయ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రైతులు నానా ఇబ్బందులకు గురి చేశారు




బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోరైతులు నానా ఇబ్బందులకు గురి చేశారనీ,కోరుట్ల నియోజకవర్గం లోని అన్ని ధాన్యం సేకరణ కేంద్రాల్లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని రేపటితో ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు వర్షకొండ ,వేములకుర్తి గ్రామాలలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలో 60 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేశామని ధాన్యం కొనుగోలు చేశామని రేపటితో మిగతా ధాన్యం కొనుగోలు కూడా పూర్తి అవుతుందని అన్నారు అదేవిధంగా మల్లాపూర్ మండలంలో 45 వేల క్వింటాల్ లు కొనుగోలు చేశామని మిగతాది రేపటితో పూర్తవుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు మెట్టుపల్లిలో 60 వేల క్వింటాల్ లు కొనుగోలు చేశామని కోరుట్లలో 36,900క్వింటాల్ లు ఇప్పటికే కోనుగోలు చేశామని అన్నారు. ఇది ఒక రికార్డు అని ఇప్పటివరకు ఎప్పుడు కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులను నానా ఇబ్బందులకు గురి చేశారని టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులను నిలువు దోపిడీ చేశారని కానీ నేడు అలాంటి దోపిడీకి అడ్డుకట్ట వేశామని కృష్ణ రావు అన్నారు కానీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చివరి దాన్యం గింజ వరకు, చివరి మొక్కజొన్న గింజ వరకు తడిసిన ధాన్యంకూడ ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ రైతుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, సర్పంచ్ పోనుకంటీ వెంకటి, తరి రామనుజం ,వార్డు సభ్యులు రాకేష్ ,చంద్రయ్య, గూడ భుమన్న, దూదిగాం గంగాధర్,పెంట లింబాద్రి, రాజు, శ్రీనివాస్,నర్సయ్య, రాజేందర్ ,శివకుమార్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ “అభివృద్ధి” - భిన్న పార్టీల, ప్రభుత్వాల వైఖరులు



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.

సమైక్య ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పన్నెండేళ్లు గడిచిపోయినా, ఆ ప్రక్రియతో ముడిపడిన అనేక ప్రశ్నలు ఇప్పటికీ సమాధానాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయి. ఒక రాష్ట్రాన్ని విభజించడం అనేది కేవలం భౌగోళిక సరిహద్దులను మార్చడం కాదు; ఆర్థిక వనరులు, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడుల ప్రవాహం, అభివృద్ధి సామర్థ్యాలను కూడా పునర్వ్యవస్థీకరించడం. అందుకే విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తామని కేంద్ర ప్రభుత్వం, జాతీయ రాజకీయ పార్టీలు, పార్లమెంట్ అనేక హామీలు ఇచ్చాయి. కానీ పన్నెండేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూసుకుంటే, హామీల కంటే నిరాశలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

విభజన అనంతరం హైదరాబాద్‌ను కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ ఒక కొత్త ఆర్థిక వాస్తవాన్ని ఎదుర్కొంది. దేశంలో అత్యధిక ఐటీ ఆదాయం, సేవారంగ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణకు కేంద్రంగా ఉన్న నగరం తెలంగాణలో మిగిలిపోవడంతో కొత్త రాష్ట్రం ఆదాయపరంగా వెనుకబడింది. ఈ పరిస్థితిని అప్పటి కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించింది. విభజన తర్వాత తొలి ఏడాదిలోనే రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల రెవెన్యూ లోటు ఏర్పడిందని అధికారిక లెక్కలు చూపించాయి. అలాంటి పరిస్థితిలో ప్రత్యేక హోదా అనేది రాజకీయ నినాదం కాదు; రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికి అవసరమైన కీలక సాధనం.

ప్రత్యేక హోదా ద్వారా కేంద్ర పన్ను రాయితీలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, అధిక కేంద్ర నిధులు లభించే అవకాశం ఉండేది. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించడానికి అది ఊతమిచ్చేది. కానీ అధికార మార్పు తర్వాత ఆ అంశం క్రమంగా రాజకీయ అజెండా నుంచి అదృశ్యమైంది.



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికల తర్వాత ప్రాధాన్యం కోల్పోయాయి. ఫలితంగా రాష్ట్రం ఆశించిన ఆర్థిక బలం అందుకోలేకపోయింది. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు తలెత్తడం సహజం.

ఎందుకంటే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం కేవలం రాజకీయ పత్రం కాదు; అది పార్లమెంట్ ఆమోదించిన చట్టం. ఆ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించినప్పటికీ, ఆ ప్రాంతాల సామాజిక-ఆర్థిక సూచికలను పరిశీలిస్తే ఆశించిన మార్పు కనిపించడం లేదు. నిరుద్యోగం, వలసలు, పారిశ్రామిక వెనుకబాటు వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

రైల్వే జోన్, ఉక్కు కర్మాగారం, పోర్టు అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లు వంటి ప్రాజెక్టులు కూడా చాలా కాలం పాటు ప్రకటనల స్థాయిని దాటలేకపోయాయి. కొన్ని పనులు ప్రారంభమైనా, అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయ ప్రభావం చూపే స్థాయికి చేరుకోలేదు. అభివృద్ధి హామీలు కాగితాలపై వేగంగా ప్రయాణించినా, నేలమీద మాత్రం నత్తనడకనే సాగాయి. పోలవరం ప్రాజెక్టు పరిస్థితి కూడా ఈ వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత అది వేగంగా పూర్తవుతుందని ప్రజలు ఆశించారు. కానీ వ్యయాలు పెరిగాయి, కాలపరిమితులు దాటిపోయాయి, నిర్వాసిత కుటుంబాల పునరావాసం ఇంకా పూర్తి కాలేదు. అభివృద్ధి పేరుతో తమ భూములు, జీవనాధారాలు కోల్పోయిన వేలాది కుటుంబాలకు న్యాయం పూర్తిగా జరగకపోవడం బాధాకరం.

అయితే ఈ మొత్తం బాధ్యతను కేంద్రంపైనే మోపి రాష్ట్ర రాజకీయ పక్షాలు తప్పించుకోలేవు. ఎందుకంటే రాష్ట్ర ప్రయోజనాల సాధనలో స్థానిక పాలకుల పాత్ర కూడా అంతే ముఖ్యమైనది. గత పన్నెండేళ్లలో అధికారంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు కేంద్రంతో తమ రాజకీయ సంబంధాలను కాపాడుకోవడంలో చూపిన చొరవను, రాష్ట్ర హక్కుల సాధనలో చూపలేకపోయాయనే విమర్శ విస్తృతంగా వినిపిస్తోంది. అధికార అవసరాలు, వ్యక్తిగత రాజకీయ లెక్కలు, ఎన్నికల సమీకరణలు రాష్ట్ర ప్రయోజనాల కంటే ముందుకు రావడం ప్రజల్లో నిరాశను పెంచింది.



ప్రత్యేక హోదా, విభజన హామీలు వంటి అంశాలు ఎన్నికల సమయంలో ప్రధాన నినాదాలుగా వినిపించాయి. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత అదే అంశాలు పక్కకు వెళ్లిపోయాయి. ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రమాదకరమైన ధోరణి. ప్రజల ఆవేదనను ఓట్ల కోసం వినియోగించి, తరువాత మరచిపోవడం రాజకీయ వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

ఆంధ్రప్రదేశ్ కథలో అత్యంత విషాదకరమైన అంశం ఏమిటంటే, రాష్ట్రం రెండు దఫాల నష్టాన్ని ఎదుర్కొనడం. మొదట విభజనతో ఆర్థిక, పరిపాలనా సవాళ్లను ఎదుర్కొంది. తరువాత ఆ నష్టాన్ని భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో మరోసారి దెబ్బతింది. ఈ రెండో దెబ్బే మరింత తీవ్రమైనది. ఎందుకంటే అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది.

దేశ పార్లమెంట్ ఇచ్చిన హామీ కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం కాదు; అది భారత ప్రజాస్వామ్య విశ్వసనీయతకు సంబంధించిన అంశం. పార్లమెంట్ ఆమోదించిన చట్టంలోని అంశాలు అమలు కాకపోతే ప్రజలు భవిష్యత్తులో ప్రభుత్వ హామీలను ఎలా నమ్మగలరు? ఒక రాష్ట్రం విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోతే, సమాఖ్య వ్యవస్థపై నమ్మకం ఎలా బలపడుతుంది?

అందుకే ఆంధ్రప్రదేశ్ విభజనను చరిత్రలో ముగిసిపోయిన అధ్యాయంగా చూడలేం. హామీలు నెరవేరే వరకు అది కొనసాగుతున్న రాజకీయ, ఆర్థిక ప్రక్రియగానే మిగులుతుంది. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి పెండింగ్ అంశాల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. అదే సమయంలో రాష్ట్ర రాజకీయ పక్షాలు పరస్పర ఆరోపణలకు బదులుగా ప్రజల హక్కుల కోసం ఏకమవ్వాలి. ఎందుకంటే చరిత్ర చివరికి ఎవరు అధికారంలో ఉన్నారన్నది కాదు, ఎవరు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నదే గుర్తుంచుకుంటుంది.

## రన్నింగ్ కాలమ్

అడవులన్నీ నరికేసి
అభివృద్ధని పేరెడితిమి
ఆకుపచ్చని భూమాత
కడుపున చెడబుడితిమి

నగరీకరణ పేరుమీద
నాశనమైన ప్రకృతి
పర్యావరణం పొందె
కాలుష్యపు ఆకృతి



-పెనుగొండ బసవేశ్వర్..

## ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు




జనసైన్యం సిటి

చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు నేడు కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్ట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.ఎస్.ఆర్. కళాశాల వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
అనంతరం డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణులు, అభిమానులను కలుసుకునేందుకు డీసీసీ కార్యాలయానికి విచ్చేయగా, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, కొరివి అరుణ్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ముత్యం శంకర్, ఇమ్రాన్ మాట్లాడుతూ, డా. మేడిపల్లి సత్యం గారు ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యమ నాయకునిగా కీలక పాత్ర పోషించారని, విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాజకీయ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.డా. మేడిపల్లి సత్యం ప్రజల ఆశీస్సులతో మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా ఉంటూ ప్రజాసేవలో కొనసాగాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్, పులి ఆంజనేయులుగౌడ్,బానోతు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్, వెన్న రాజ మల్లయ్య, సరిల్ల ప్రసాద్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆరేపల్లి రాజేందర్, వెన్నం రజిత రెడ్డి, దండి రవీందర్,కర్రె పావని, షబానా, హసీనా, పడాల అజయ్ గౌడ్, ములకల కవిత, వంగల విద్యాసాగర్, బషీరుద్దీన్, జీడి రమేష్, మిరాజ్, కుంభాల రాజ్ కుమార్, గోపాల్ రెడ్డి, ఉప్పరి విశాల్, జి ఎస్ ఆనంద్, ఫహాద్, అస్తపురం తిరుమల,ఎజ్రా, మాసూమ్ ఖాన్,మొసర్ల రామ్, రెడ్డి జ్యోతి రెడ్డి జీలకర్ర రమేష్ సోహెల్,గడప శ్రీనివాస్,కుర్ర పోచయ్య, హసీనా,పెంట శేఖర్, ఈశ్వరి, షబానా, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని నైతిక బాధ్యత



**జనసైన్యం సిటి**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఇంచార్జ్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె రాణి ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ సంయుక్తంగా జిల్లా ప్రధాన న్యాయస్థాన పరిసరాలలో పర్యావరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇన్చార్జి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె రాణి మొక్కలను నాటారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుని నైతిక బాధ్యత కూడా. చెట్లను నాటడం, నీటి వనరులను సంరక్షించడం మరియు కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలం. పచ్చని పర్యావరణ పరిరక్షణ కోసం మనమందరం సంకల్పంతో ముందుకు సాగుదాం పర్యావరణాన్ని రక్షిస్తే పర్యావరణం మనల్ని రక్షిస్తుందని అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు సీనియర్స్ సివిల్ జడ్జి కె రాణి, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ సిహెచ్ కిరణ్ కుమార్, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ జి శ్రీనివాస్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం



**జనసైన్యం సిటి**
కోహెడ మండల్ తీగలకుంటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది, పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి గ్రామంలో లో ప్రాథమిక పాఠశాలలో మెక్కలు నాటడం జరిగింది, మరియు ప్లాస్టిక్ వాడకాన్ని తాగించాలని చెప్పడం జరిగింది ఇందులో భాగంగా సోమారపల్లి లో ఉపాధి హామీ కార్మికులకు మోతుక విస్తరులుకుటడం అవగాహన కలిపించడం జరిగింది, మరియు ప్రతిరోజూ గ్రామంలోని పర్యావరణాన్ని కాపాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భుక్య శారద రాథోడ్,గారు మరియు ఉపసర్పంచ్ రాగుల మహేష్ గారు, వార్డ్ మెంబర్స్ జాలిగా మనిషా సంపత్, దయ్యాల స్వప్న మహేందర్, పెరుగు సంజీవరెడ్డి, రేవోజి శంకర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్మిడి శారద, శనిగరం పద్మ, అంగన్వాడి టీచర్ దానబోయిన సమ్మవ్వ,ఆశా వర్కర్స్ వేల్పుల పుష్ప, రేవోజు లావణ్య, కరోబార్ మెట్టు వెంకటరెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, మూల లక్ష్మారెడ్డి, ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి, పెద్దిరెడ్డి ఇట్టి రెడ్డి రాజిరెడ్డి, మ్యాకల మహేందర్ రెడ్డి, లింగంపల్లి నరసింహులు, మెతుకు లక్ష్మారెడ్డి బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు జాలిగం సంపత్ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



జనసైన్యం సిటి

పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , పర్యావరణాన్ని రక్షించకపోతే భవిష్యత్ తరాలకు భద్రత లేదని , అందుకే భవిష్యత్ తరాలకు పచ్చని భూమిని అందించడానికి ప్రతి ఒక్కరి కృషి చేస్తేనే రేపటికి భద్రత ఉంటుందని మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణరావు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జ్యోతి నగర్ లో గల గణేష్ మండపం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన పంచభూతాల కలయికే మన పర్యావరణం అని, అయితే, ఆధునిక మానవుడి స్వార్థం, మితిమీరిన సాంకేతికత, పారిశ్రామికీకరణ వల్ల నేడు పర్యావరణం తీవ్ర ముప్పును ఎదుర్కొంటోందన్నారు. గ్లోబల్ వార్మింగ్ (భూతాపం), అడవుల నరికివేత, ప్లాస్టిక్ కాలుష్యం వంటి సమస్యలు భూమి ఉనికికే ప్రమాదకరంగా మారాయన్నారు..
పర్యావరణాన్ని రక్షించుకోవడానికి భవిష్యత్ తరాలను కాపాడుకోవాల్సిన పరిస్థితులు అవసరం ప్రస్తుతం ఏర్పడిందన్నారు. ముఖ్యంగా పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మొక్కలను నాటడం,
ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, జల సంరక్షణ, పునరుత్పాదక ఇంధనం , వ్యర్థాల నిర్వాణపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించకపోవడంతో నేడు నిప్పుల కొలిమిలా వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రస్తుతం ఉన్న విపరీతమైన ఎండలు, వడగాల్పులే ఇందుకు నిదర్శనం అన్నారు. బొగ్గు ,పెట్రోల్ డీజిల్ తో నడిచే వాహనాల తో తీవ్రమైన వాయు కాలుష్యం ఏర్పడుతుందని, అందుకే ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని సూచించారు. ప్రకృతిని వినియోగించుకోవాలని, సోలార్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. చెట్లను విరివిగా పెంచినప్పుడే ప్రాణవాయువు లభిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మానేరు పర్యావరణ సమితి .
బండి శ్రవణ్ కుమార్. నరేందర్ రెడ్డి. తోట లక్ష్మణ్ రావు.
వేముల రవీందర్. వి . సుగుణాకర్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి.
రుద్ర లక్ష్మణ్. గుజ్జా శ్రీను.
వ ా ట ా రి వెంకటస్వామి. సత్యనారాయణ. తోట రాజేందర్. పిట్టల మధుసూదన్.
దయ్యాల మల్లేశం .లతోపాటు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన బొబ్బిలి నిధి శ్రీ పటేల్



**జనసైన్యం సిటి**

కరీంనగర్‌కు చెందిన చిన్నారి బొబ్బిలి నిధి శ్రీ పటేల్ అరుదైన ఘనతను సాధించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరును నమోదు చేసుకుంది. 20 ఆగస్టు 2020న జన్మించిన నిధి శ్రీ పటేల్, కేవలం 5 సంవత్సరాల వయసులో తైక్వాండోలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ ఒక నిమిషంలో 112 తైక్వాండో కిక్స్ కిక్ ప్యాడ్‌పై రెండు కాళ్లతో ప్రదర్శించి ఈ రికార్డును సాధించింది. ఈ సందర్భంగా ఖఎ= ఖువన్షశీఅనశీ ాఘ్నువవఎఎ కోచ్ రాకేష్ రెడ్డి చిన్నారి నిధి శ్రీ పటేల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. నిరంతర సాధన, క్రమశిక్షణ మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అలాగే KHR Academy డైరెక్టర్ గౌతమ్ రెడ్డి నిధి శ్రీ పటేల్ సాధించిన ఈ ఘనత పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. నిధి శ్రీ పటేల్ సాధించిన ఈ విజయం కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు క్రీడా ప్రముఖులు ప్రశంసించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మానవాళికి భవిష్యత్తు.



**జనసైన్యం సిటి**

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి భవిష్యత్తు ఉంటుందని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి సీనియర్ నాయకులు , మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని , పర్యావరణ దినోత్సవం (జూన్ 5) వేడుకలలో భాగంగా అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం కొత్తపల్లి మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో విజయవంతంగా చేపట్టారు. కొత్తపల్లి మండలం చింతకుంట లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి, బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. గడిచిన 12 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం కేవలం ఆర్థిక, సాంకేతిక రంగాలకే కాకుండా పర్యావరణ రక్షణకు కూడా సమాన ప్రాధాన్యతనిచ్చిందన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు బిజెపి శ్రీకారం చుట్టిందని, ఆ దిశలోనే'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం , గౌరవార్థం ఒక మొక్కను నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ రూర,ల్ మండల శాఖ అధ్యక్షులు ముత్తునూరి హరీష్, కుంట తిరుపతి,18 డివిజన్ కార్పొరేటర్ వాసాల రమేష్ కాజీపూర్ సర్పంచ్ కోమటిరెడ్డి ఆంజనీ కుమార్, కమాన్ పూర్ సర్పంచ్ పెనుగొండ మానస ప్రవీణ్ , కమాన్ పూర్ ఉప సర్పంచ్ అరె నరేష్,బిజెపి నాయకులు సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి ,జాడి బాల్ రెడ్డి, చిన్నబోయిన శ్రీనివాస్ ఇల్లెందుల ఆనంద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**జనసైన్యం సిటి**

ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి. రేవతి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఈ. ప్రమిద పిలుపునిచ్చారు. జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై హుస్నాబాద్ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం పోలీసు శాఖ అధికారులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి బి. రేవతి మాట్లాడుతూ రాజీకి వీలున్న కాంపౌండబుల్ కేసులన్నింటినీ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొని సమయం, ధనం ఆదా చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో జడ్జిలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జడ్జిలు సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి, పీపీ ఎం.కె. నాగరాజ్, హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, బెజ్జంకి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పి. లక్ష్మారెడ్డి, పి. అభిలాష్, ప్రశాంత్, తిరుపతి, సీనియర్ న్యాయవాదులు ఒగ్గోజు సదానందం, కన్నోజు రామకృష్ణ, జె. కిరణ్ కుమార్, ఉప్పరపల్లి సంపత్, దీకొండ ప్రవీణ్, విశ్వతేజ్, సాయికుమార్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి.




**జనసైన్యం సిటి**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బందితో కలసి తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా మాట్లాడుతూ ఈవియం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలనీ సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదులను వి వి ప్యాట్ స్టోరేజీ విధానాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదరపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏన్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్ ,బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , సిపియం పార్టీ ప్రతినిధి డి, నరేష్ పటేల్, ఏఐఎంఐఎం పార్టీ ప్రతినిధులు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, బిజెపి పార్టీ ప్రతినిధి బి సాయికృష్ణ ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ పేరిట ఒక మొక్క నాటడం గొప్ప కార్యక్రమం



**జనసైన్యం సిటి**

ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పర్యావరణ ఉద్యమం "ఏక్ పెడ్ మా కే నామ్" (అమ్మ పేరుతో ఒక మొక్క) ప్రోగ్రాంలో భాగంగా , ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున జమ్మికుంట బిజెపి నాయకులు కార్యకర్తలు తో కలిసి స్థానిక ప్రైమరీ స్కూల్లో కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మొక్కను నాటారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆ దిశలోనే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి గౌరవార్థం ఆమె జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి రక్షించుకుంటే , అటు అమ్మకు గౌరవాన్ని , ఇటు పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారన్నారు. ప్రధానంగా గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను అరికట్టడానికి దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం లక్ష్యం గా ప్రతి ఏటా పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలని, ఆ దిశలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న గొప్ప సందర్భంలో ఉన్నామన్నారు. 2014 మే 26న మొదటిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోడీ, ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి మూడో విడతగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.. ఈ సుదీర్ఘ పాలనా మైలురాయిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. జూన్ 5 నుంచి 21 వరకు 17 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ , కనుమల గణపతి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, ఇంగ్లీ ప్రభాకర్, ఉప్పుల రమేష్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్ కుమార్,ఆకుల పోచయ్య, తిరుపతి, శ్రీవర్తి అఖిల్, ఎండి నస్రుద్దీన్, ఎండి షఫీ, మట్ట పవన్, గుత్తికొండ రాంబాబు, చింతల ఐలయ్య, దాసు, గర్రెపల్లి నిరూపమా, చుక్కల గంగాభవాని, కేశవ స్వరూప, ఆడవాళ్ళ శ్రీధర్, ఆవుల తిరుపతి, శ్రీపాల్ రెడ్డి మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను సంపన్నులను చేసే సన్నవడ్లు

**జనసైన్యం సిటి**

సన్నవడ్ల సాగుతో రైతులు సంపన్నులవుతారని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు అన్నారు. స్టడీ టూర్ లో భాగంగా కర్ణాటక రాష్ట్రం గదక్ నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ యార్డును విస్తీర్ణన 156 ఎకరాల విస్తీర్ణ గల మార్కెట్ యార్డును శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, రైతులు సందర్శించారు. సందర్శనలో భాగంగా మార్కెట్ యార్డ్ ను పరిశీలించి, అక్కడి రైతులతో, అధికారులతో మాట్లాడి సన్న వడ్లు సాగు, మార్కెటింగ్ విధానం, సన్న వడ్లతో రైతులకు వచ్చే లాభాలు వంటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, ప్రజా పాలనతో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ముఖ్యంగా రైతులను సంపన్నులను చేయడంలో భాగంగా మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న సన్నవడ్ల సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సన్నాలు పండించిన రైతులకు బోనస్ సైతం చెల్లిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆది శ్రీనివాస్



గారి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకువెళ్తుందని, వారి ఆదేశాల మేరకు వచ్చిన కర్ణాటక స్టడీ టూర్ లో భాగంగా ఇక్కడి పంటలు, కొనుగోలు వివరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని, తాము పరిశీలించిన అంశాలను తమ ప్రాంతంలోని రైతులకు క్షుణ్ణంగా వివరించి వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో సన్నవడ్ల సాగు చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్శనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పర్శరాములు, ఖమ్మం గణేష్, మానుపాటి పర్శరాములు, చెరుకు శంకర్, రైతులు పాల్గొన్నారు.

## జనసేన చీఫ్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం



**జనసైన్యం సిటి**
రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంపై సినిమా స్టంట్ నాయకులకు అక్కసు ఎందుకని హుస్నాబాద్ జేఏసీ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం జనసేన పార్టీ చీఫ్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని,నాలుగు కోట్ల ప్రజలను కించపరిచేలా ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని చంపి బిడ్డను వేరు చేశారనడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనన్నారు.మోడీ అడుగుజాడల్లో నడుస్తున్న కేంద్ర మంత్రులు తెలంగాణ విభజనను పాకిస్తాన్ విభజనతో పోల్చడం తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయటమేనని మండిపడ్డారు. ఇదిచాలదన్నట్లు జనసేన పార్టీ చీఫ్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి డైరెక్షన్లో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో తెలంగాణ ఉద్యమం మీద, పరిపాలన మీద కుట్రపూరిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తెలంగాణ ప్రజల భూములను కబ్జా చేస్తూ తెలంగాణ ప్రజలను అవమానపరిచేలా మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ నీ సినిమా డైలాగులు ఇక్కడ చెల్లవని హెచ్చరించారు. 1200 మంది అమరుల త్యాగాన్ని ప్రాంతీయవాదాన్ని ఉగ్రవాదంతో పోల్చిన గుణహీనుడివని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్నే సీమాంధ్ర పెట్టుబడిదారులే నడిపిస్తున్నారని ఇకపై వారి కుట్రలు చెల్లవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి,మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య,కోహెడ కొమురయ్య,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,మండల జంపన్న, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, తొందూరి ఎల్లయ్య, జంగ విజయ, గూడ పద్మ, అక్బర్, పెట్టెం కుమారస్వామి, కొంగల రాంచంద్రరెడ్డి, రమేష్ యాదవ్, డాక్టర్ఎదులాపురం తిరుపతి, యాదగిరి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పొన్నాల వినోద్, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, లింగచారీ, ఐలయ్య భిక్షపతి నిర్మల మ్యాక రమేష్, మ్యాకల సమ్మయ్య, దుర్గం రవీందర్, లింగ మూర్తి, రామక్క తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పుట్టినరోజు వేడుకలు



బోయిని పల్లి జన సైన్యం :
బోయినపల్లి మండలం లోని అనంతపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కరీంనగర్ ణజజ అధ్యక్షులు, చొప్పదండి శాసన సభ్యులు ణతీ. గౌరవ శ్రీ మేడిపల్లి సత్యం పుట్టినరోజు వేడుకను గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగాధర కావ్య -లక్ష్మణ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి గారు,వఞ-పీుజ శ్రీ వంగపల్లి రాజిరెడ్డి గారు, కాంగ్రెస్ నాయకులు అలువాలా ధర్మయ్య, జాగిరి వెంకటేష్, గంగినేని కరుణాకర్, ఎముండ్ల రమేష్, జాగిరి రమేష్, తోడేటి చంటి, శ్రీకాంత్, పూర్ణచందు, గంగాధర నరేష్, కరణ్, విష్ణు, మనోజ్, మిర్యాల రవీందర్ రెడ్డి, గొల్లపల్లి మొండయ్య, అలువాలా భూమయ్య, సావనపల్లి గంగయ్య, గంగాధర ప్రేమ్, ఆనందం, అరుణ్ కుమార్, కన్నం రాజు, నేరెళ్ల మునిందర్ గౌడ్ మరియు కంకణాల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పై ఉన్న శ్రద్ధ పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుపైకాంగ్రెస్ కు ఎందుకు లేదు..!?



**జనసైన్యం సిటి**
ప్రభుత్వ నిధులతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ, కరీంనగర్ జిల్లా నుండి దేశ ప్రధానిగా ఎదిగి, దేశ గతిని మార్చడంలో, సంస్కరణలో కీలక పాత్ర వహించిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని కాంగ్రెస్ సర్కార్ విస్మరించడంపై ఆ పార్టీ ద్వంద్వ నీతి బహిర్గతమైందని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. శుక్రవారం రోజున కరీంనగర్లో ఆయన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్క నాటుతూ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో రాజీవ్ విగ్రహం ఏర్పాటు చేసి , కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని 'పీవీ' కి అవమానం చేసేలా కాంగ్రెస్ వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా ధనంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తూ, ఇదే జిల్లా గడ్డపై పుట్టి దేశ ప్రధానిగా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించిన 'భారత రత్న' పి.వి. నరసింహారావు విగ్రహ ఏర్పాటును పక్కన పెట్టడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పై ఉన్న శ్రద్ధ పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుపైకాంగ్రెస్ కు ఎందుకు లేదనీ ఆయన తీవ్రంగా మండిపడ్డారు.రాజీవ్ గాంధీ విగ్రహానికి సర్కార్ నిధులు ఇచ్చి.. పివి నరసింహారావు విగ్రహం కోసం సర్కార్ నిధులు ఇవ్వకపోవడంలో ఆంతర్యం, అభ్యంతరం ఏంటని ఆయన ధ్వజమెత్తారు.గాంధీలకు ఒక న్యాయం .. మరొకరి విషయంలో అన్యాయం చేసేలా వ్యవహరించడమే కాంగ్రెస్ సంస్కృతి అన్నారు. కరీంనగర్ జిల్లా నుండి దేశ ప్రధాని స్థాయికి ఎదిగిన పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని, ఇక్కడ పీవీ నరసింహారావు విగ్రహం పెట్టాలని దశాబ్ద కాలంగా డిమాండ్ ఉన్న పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఒకే కుటుంబానికి చెందిన నాయకుల విగ్రహాలు, స్కీమ్ లకు పేర్లు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు అయిన పీవీని విస్మరించడం వెనుక కాంగ్రెస్ 'గాంధీ-నెహ్రూ' కుటుంబ భక్తి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా వ్యాఖ్యానించారు.. "దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి రక్షించిన సంస్కర్త, కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ అయిన పీవీ నరసింహారావును విస్మరించి, ప్రభుత్వ ఖర్చుతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం కాంగ్రెస్ పక్షపాత వైఖరికి నిదర్శనం అని బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు.ఇట్టి కార్యక్రమంలో వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్రెడ్డి మాటూరు వెంకటస్వామి కాసం సంతోష్ రుద్ర లక్ష్మణ్ సుమంత్ పిట్టల మధు సుగుణాకర్ రెడ్డి రవీందర్ సత్యనారాయణ లక్ష్మారెడ్డి బాలు ఎలిగేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం.




**జనసైన్యం సిటి**
వేసవి శిక్షణలో నేర్చుకున్న మెలకువలను ఉపయోగించి భవిష్యత్తులో ఉత్తమ బ్యాడ్మింటన్ క్రీడాకారులుగా రాణించాలని కొడిమ్యాల ఎంపీడీవో స్వరూప విద్యార్థులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా యువజన క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గత 35 రోజులుగా నిర్వహించిన ఉచిత బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో స్వరూప, సర్పంచ్ జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం కోడిమ్యాలలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రతను లెక్కచేయకుండా విద్యార్థులు పెద్ద సంఖ్యలో శిక్షణ శిబిరంలో పాల్గొనడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. క్రీడల వల్ల మంచి క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని ఎంపీడీవో స్వరూప, సర్పంచి జీవన్ రెడ్డిలు అన్నారు. శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గాను శిక్షకులు ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను ఎంపీడీవో స్వరూప, సర్పంచ్ జీవన్ రెడ్డి లతో పాటు పలువురు అభినందించారు. ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు శాన్వి ,సహస్ర, అన్విత, హానియ లు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను కానుగుల మోహన్ ,మిత్రమండలి- 87 హుస్నాబాద్ సౌజన్యంతో అందజేశారు. శిక్షణ శిబిరం చివరి రెండు రోజులు నిర్వహించిన టోర్నమెంట్లో సింగిల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన మొదటి ఐదు స్థానాలకు గాను సీనియర్ బాలుర విభాగంలో జె .గౌతం కృష్ణ, కే .హర్షిత్, కె. వర్షిత్ ,వి. శివ సాయి, బి .కార్తీక్ సీనియర్ బాలికల విభాగంలో జి. కీర్తి , జె.లేఖ్యన, ఐ.సిరి చందన ,జి. కీర్తన, జి. ఐశ్వర్య జూనియర్ బాలుర విభాగంలో ఎం. సృజన్, జె. జస్వంత్, ఐ. జాయ్ చరణ్, ఈ. దశ్వ ,జూనియర్ బాలికల విభాగంలో కే .అన్విత, ఈ. సహస్ర, హానియా, శివ చైత్ర ,ఎన్ .షాన్వి లు మొదటి ఐదు స్థానాలు సాధించగా వీరికి ఎంపిడిఓ స్వరూప, సర్పంచ్ జీవన్ రెడ్డి ఉపసర్పంచ్ గుర్రం నరసయ్య గౌడ్ తదితరులు బహుమతులను అందజేశారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న 44 మంది మందికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శిక్షకులు ,ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ శిక్షణ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సీనియర్ క్రీడాకారులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర అధ్యక్షత వహించగా ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య గౌడ్, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు ,చొక్కాల మహేందర్, గ్రామ కార్యదర్శి రాధ, శిక్షకులు, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు సత్యానంద్,హమీదుల్లా ఖాన్, ఆర్. అంజయ్య , వి.సంపత్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హర్షించాల్సింది పోయి విమర్శలా..?

**జనసైన్యం సిటి**




జగిత్యాల - కరీంనగర్ జాతీయ రహదారిని (ఎన్ హెచ్-563) 4 వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రహదారి నిర్మాణం కోసం చేసిన కృషిని బి ఆర్ ఎస్ నేతలు , మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారని , అందుకే ఆయన అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని , సుంకే రవిశంకర్ చేసిన వ్యాఖ్యలను బిజెపి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి చిత్రపటాలకు గంగాధర చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జగిత్యాల, కరీంనగర్ జాతీయ రహదారి విషయంలో నాడు కరీంనగర్ ఎంపీగా కెసిఆర్ , వినోద్ రావు చేయలేని పని బండి సంజయ్ , బిజెపి పై ఎమ్మెల్యే సుంక రవిశంకర్ నోరు పారేసుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు , కరీంనగర్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన కెసిఆర్ చేయలేని పనిని బండి సంజయ్ చేస్తే హర్షించాల్సింది పోయి విమర్శలు చేస్తారా..,? రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉంది.. ఆ సమయంలో కరీంనగర్ ఎంపీ గా వినోద్ కుమార్ రావు ఉన్నా కూడా ఏ నాడు కూడా ఈ ప్రాంత రహదారి కోసం ఆలోచన చేయలేదని ఆయన విమర్శించారు. నేడు కరీంనగర్ జగిత్యాల రహదారి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో బండి సంజయ్ కుమార్ పని చేసి , కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రహదారి నిర్మాణం చేపించడానికి నిధులు మంజూరు చేయిస్తే జీర్ణించుకోలేని స్థితిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. కరీంనగర్ ..జగిత్యాల ప్రాంత ప్రజల దశాబ్దాల గల సమస్య ను కేంద్రం పరిష్కరించిందని , కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణం కోసం బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బండి సంజయ్ కృషితోనే నేడు కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారి సాకారం అవుతుందన్నారు. ప్రధానంగాతెలంగాణలోని రెండు ప్రధాన రహదారుల విస్తరణకు (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల మరియు జగిత్యాల-కరీంనగర్) కలిపి మొత్తం రూ.?7,597.16 కోట్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇందులో కేవలం జగిత్యాల-కరీంనగర్ సెక్షన్ కోసమే రూ.?2,395 కోట్లు ఖర్చు చేయనున్నారని తెలిపారు. దాదాపు 58 కిలోమీటర్ల పొడవుతో జగిత్యాల - కరీంనగర్ సెక్షన్ను( బి ఓ టి) పద్ధతిలో విస్తరించనున్నారని తెలిపారు. ఇందులో భారీ ట్రాఫిక్ ఉండే జనాభా ప్రాంతాలను తప్పిస్తూ కొత్తగా 34.96 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్లు కూడా నిర్మించనున్నారని , . ఈ హైవే పై వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నారనీ తెలిపారు.. ముఖ్యంగా ఈ 4 లేన్ల రోడ్డు అందుబాటులోకి వస్తే జగిత్యాల - కరీంనగర్ మధ్య ప్రయాణ సమయం దాదాపు 45 నిమిషాల పాటు కలిసి వస్తుందని, ఈ హైవే విస్తరణ వల్ల జగిత్యాల, పోతారం, గంగాధర, కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగాతొలిగిపోనున్నాయన్నారు. ఈ ప్రాజెక్ట్ పీఎం గతి శక్తి కింద రూపుదిద్దుకోవడం వల్ల కరీంనగర్, జగిత్యాల జిల్లాల సామాజిక, ఆర్థికాభివృద్ధికి, ముఖ్యంగా స్థానిక వ్యాపారాలకు, రైతులకు తమ ఉత్పత్తులను రవాణా చేయడానికి ఎంతో మేలు చేకూరనుందన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర మండల బిజెపి శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్, జిల్లా కోశాధికారి వైద్య రామానుజన్, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాదాల భాస్కర్, ప్రజా ప్రతినిధులు చంద్రారెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, జిల్లా నాయకులు సుద్దాల రవీందర్ రెడ్డి, వినుకొండ నరసింహారెడ్డి, పెంచాల రాములు,ఆకుల మనోహర్, దయ్యాల ప్రణయ్, హర్ష రాజు, వోడ్నాల రాజు, పరశురాముడు,చిందం ఆంజనేయులు,సుంకరి అనిల్, కట్ల శ్రీనివాస్, కొమురయ్య, శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



30 Years OF EXCELLENCE
Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st
RANK
A Legacy of Leadership!
Best from Karimnagar,
Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance.
Motivation.
Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work,
Dedication and Determination
have made us all
extremely proud.
Keep Shining!
DREAM BIG.
WORK HARD.
ACHIEVE THE BEST.